# ఎలక్షన్ టూరిస్టులను నమ్మొద్దు

- ఎన్నికలొస్తేనే కాంగ్రెస్, బీజేపీకి ఓటర్లు గుర్తొస్తారు
- ప్రజలపక్షాన నిలబడే వారిని ఆదరించాలి
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- 11, 23వ వార్డులు, హన్వాడలో ఎన్నికల ప్రచారం
- పాల్గొన్న మాజీ మంత్రి చంద్రశేఖర్


మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్


హన్వాడ : వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడుతున్న మంత్రి

మహబూబ్‌నగర్ టౌన్, నవంబర్ 3 : ఎన్నికల సమయంలో వచ్చే టూరిస్టులను నమ్మితే తర్వాత గోసపడుతామని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. 11వ వార్డు పరిధిలోని పాతపాలమూరు, బాలాజీనగర్, 23వ వార్డు పరిధిలోని శివశక్తినగర్, మేకల బండలో రోడ్‌షో నిర్వహించారు. మంత్రికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. పాతపాలమూరులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే రెండు పర్యాయాలు ఎంతో కష్టపడి మహబూబ్‌నగర్ అభివృద్ధి చేసిన మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ మరో లక్ష మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత పి.చంద్రశేఖర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శుక్రవారం పాతపాలమూరులో జరిగిన ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి పాల్గొన్నారు. తన బాల్యమంతా పాతపాలమూరులోనే సాగిందని, ఇక్కడి ప్రజల కష్ట సుఖాలన్నీ తెలు
స
న్నారు.
బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎన్నో కష్టాలను అనుభవిస్తూ జీవించారని, గతంలో కనీసం తాగునీరు, మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ ప్రాంతంలో పేదలకు డబుల్‌బెడ్రూం ఇండ్లు ఇచ్చామన్నారు. ఒక్క పాతపాలమూరులోనే రూ.12. 14కోట్ల ఆసరా పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. భారీ మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం మాజీ మంత్రి పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతిపక్షాలు జాతరలో వెలిసే అంగడి లాంటి వారని, ఓట్ల జాతర అయిపోగానే ఆ దుకాణాలను ఎత్తేస్తారన్నారు. వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. నిరంతరం ప్రజా సంక్షేమం గురించి ఆలోచించే శ్రీనివాస్ గౌడ్‌ను గెలిపించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, సింగిల్ విండో చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్రీనివాసులు, తిరుపతమ్మ, నాయకులు నవకాంత్, మాల్యాద్రిరెడ్డి, వెంకటేశ్‌గౌడ్, వాజిద్, హాజీ తదితరులు పాల్గొన్నారు.

**మాయమాటలకు మోసపోవద్దు**

హన్వాడ, నవంబర్ 3 : కాంగ్రెస్, బీజేపీ మాయమాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని, ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని షేక్‌పల్లి, అయోధ్యనగర్, అత్యకుంట తండా, ఎల్లబాయితండాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. మంత్రి ప్రచారం సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలు, కార్యకర్తలు డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఎల్లబాయితండాలో ఎద్దులబండి ఎక్కి ర్యాలీ చేపట్టారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అడగకుండానే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. పదేండ్లలోనే పల్లెలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని, మరోసారి అవకాశమిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. రైతుబంధు, దళితబంధు, బీసీ బంధుతో అన్నివర్గాల ప్రజలకు అండగా నిలిచారన్నారు. మీ తండాలో మీరే అభివృద్ధి చేసుకోవాలనే లక్ష్యంతో తండాలను గ్రామ పంచాయతీలు చేసిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌ను మరోసారి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజు, జెడ్పీటీసీ విజయనిర్మల, రామణారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, వైస్ ఎంపీపీ లక్ష్మి, సర్పంచులు శ్రీదేవి, సుగుణ, సక్రిబాయి, పగిలమ్మ, సింగిల్ విండో వైస్ చైర్మన్ వెంకటయ్య, కృష్ణయ్యగౌడ్, ఎంపీటీసీ వడ్లశేఖర్, నాయకులు లక్ష్మయ్య, జంబులయ్య, బాలయ్య, యాదయ్య, నరేందర్, హరిచందర్, చెన్నయ్య, రాఘవులు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# కులవృత్తులకు ప్రభుత్వ ప్రోత్సాహం

- మత్స్యకారుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట
- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి
- ముదిరాజ్‌లతో ఆత్మీయ సమ్మేళనం


ఆప్యాయంగా పలుకరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి


నారాయణపేట, నవంబర్ 3 : కులవృత్తులకు ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహం అందించిందని నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్‌లకు సామాజిక వర్గంలో ఒక ప్రతినిధి అవసరమని, అందుకు అత్యంత యోగ్యత కలిగిన వ్యక్తి ఎర్రశేఖర్ అని తెలిపారు. ఉత్తర తెలంగాణలో ముదిరాజ్‌ల ప్రతినిధిగా, రాజ్యసభ సభ్యుడిగా బండ్ల ప్రకాశ్ ఉన్నారని, అలాగే దక్షిణ తెలంగాణలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ ఆ స్థాయికి ఎదగాలని ఆకాక్షించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడుకు ఏడు అసెంబ్లీ స్థానాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ముదిరాజ్‌పై ఉందన్నారు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ మాట్లాడుతూ టికెట్ కేటాయింపు విషయంలో కాంగ్రెస్ పార్టీ తనకు ద్రోహం చేసిందన్నారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీలో సరైన ప్రాధాన్యత లేదని విమర్శించారు. బీఆర్‌ఎస్‌లో ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించారని, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలన్న ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లతో చర్చించి పార్టీలోకి ఆహ్వానించారన్నారు. రానున్న రోజుల్లో పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని చెప్పడం జరిగిందన్నారు. పదేండ్లలో సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణలో అభివృద్ధి జరిగిందన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో ముదిరాజ్‌ల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ విద్యాసాగర్, మాజీ సర్పంచ్ రవి, జెడ్పీటీసీ అంజిలి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ నాగరాజు, దామరగిద్ద మండల అధ్యక్షుడు ఆశన్న, కృష్ణయ్య, కౌన్సిలర్ గురులింగం, మాజీ కౌన్సిలర్ మారుతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధిని చూసి ఓటెయ్యండి**

దామరగిద్ద, నవంబర్ 3 : అభివృద్ధిని చూసి ప్రజలు ఓటేయాలని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంతోపాటు తండా, కంసాన్‌పల్లిల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. మండలంలోని మద్దెలబీడు, గుడిమున్కన్‌పల్లి, ముస్తాపేట, ఉడ్మల్‌గిద్ద గ్రామాల్లో కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ భీమయ్యగౌడ్, పీఏసీసీఎస్ అధ్యక్షుడు ఈదప్ప, ఎంపీపీ బక్క నర్సప్ప, వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, సర్పంచ్ వన్నాడి ఆశమ్మ, మాజీ ఎంపీపీ సువర్ణమ్మ, విద్యావతి తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసేవారికి పట్టం కట్టాలి

- పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల అమలు
- కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరు
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి


పాలెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట, నవంబర్ 3 : మంచి చేస్తున్న వారిని ఆదరిస్తే మరింత మేలు చూకూరుతుందని.. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే తిరిగి గోసపడడం ఖాయమని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కనిమెట్ట, పాతజంగమాయపల్లి, పాలెం, నిర్వేన్, రామానంతపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 55ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు అన్ని విధాలుగా అన్యాయానికి గురయ్యారని, బీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి సాధ్యమైందన్నారు. ఇటీవలే కర్నాటక రాష్ట్రంలో ప్రజలు నమ్మి కాంగ్రెస్‌కు అధికారమిస్తే అదోగతి పాలు చేసిందన్నారు. కనీసం 5గంటలు కరెంటు ఇవ్వలేక చేతులెత్తేసిందన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ప్రజలు, రైతాంగం తీవ్రంగా నష్టపోతారన్నారు. పేదల కడుపులు నింపాలని కేసీఆర్ పాటుపడుతున్నారని, ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజల గుండెల్లో సీఎం కేసీఆర్ ఉన్నారన్నారు. ముచ్చటగా మూడోసారి బీఆర్‌ఎస్ గెలుపు ఖాయమన్నారు. అనంతరం ఓ వృద్ధురాలు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ.. మీరు ధైర్యంగా ముందుకెళ్లండి బిడ్డా.. మిమ్మల్ని గెలిపించే బాధ్యత మాదేనని కనమెట్టకు చెందిన వృద్ధురాలు గొల్ల కర్రెమ్మ తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు శ్రీను, బాలకృష్ణ, మిషేక్, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి ప్రశాంత్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు కొండారెడ్డి, భీంరెడ్డి, రాణి, నిర్మలారెడ్డి, పద్మానెహ్రూ, జగన్, మోహన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

- అభివృద్ధికి అడ్డం పడుతున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి
- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
- ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

మక్తల్ టౌన్, నవంబర్ 3 : అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి ఆదరిస్తే మీలో ఒకడిగా ఉంటూ మరింత అభివృద్ధికి పాటుపడుతానని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని దాసర్‌దొడ్డిలో ఎన్నికల ప్రచారానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. నిరంతరం ప్రజల సంక్షేమానికి పాటుపడే వారిని ఆదరిస్తేనే భవిష్యత్ బాగుంటుందన్నారు. నియోజకవర్గ ప్రజలే నా కుటుంబమని భావించి నిత్యం వారి శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రతి ఇంటికీ సంక్షేమం అందించి అండగా నిలిచారన్నారు. ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని, ప్రతిఒక్కరూ సీఎంకు అండగా నిలవాలని కోరారు. 2023 ఎన్నికల మ్యానిఫెస్టోలో అన్నపూర్ణ పథకం ద్వారా పేద కుటుంబానికి సన్నబియ్యం, రైతుబంధు పథకం ద్వారా రూ.16వేలకు పెంపు, పేదలకు ఇండ్ల స్థలాలతోపాటు పింఛన్ల పెంపు, పేద మహిళలకు జీవనభృతి, వంటగ్యాస్ రూ.400లకే అందజేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు అమలుకు సాధ్యం కాని హామీలను ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని, జాగ్రత్తగా లేకపోతే నట్టేట ముంచుతారన్నారు. ఆలోచించి అభివృద్ధికి పాటుపడుతున్న కారుగుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామాల్లో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రజలను ఆప్యాయంగా పలుకరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు ఆశిరెడ్డి, వెంకట్రాములు, రాజు, మల్‌రెడ్డి, జయానంద్, నేతాజీ, వెంకటేశ్, వెంకటయ్య పాల్గొన్నారు.


దాసర్‌దొడ్డిలో ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

# హ్యాట్రిక్ సీఎం కేసీఆరే

- బీఆర్‌ఎస్‌తోనే అన్నివర్గాల సంక్షేమం
- జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి


వృద్ధులతో కలిసి బొడ్డెమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల టౌన్, నవంబర్ 3 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపు తథ్యమని, హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ ఖాయమని జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట 11వ, 2వ వార్డుల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రతిఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. సన్నబియ్యం, బీమా సదుపాయం, సౌభాగ్య లక్ష్మి పథకం కింద అర్హులైన పేద మహిళలకు ప్రతినెలా రూ.3వేల జీవనభృతి అందజేస్తామన్నారు. వృద్ధులు, దివ్యాంగులకు దశల వారీగా పింఛన్ పెంచి ఇవ్వనున్నట్లు తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి మరోసారి ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. 2014 కంటే ముందు జడ్చర్ల ఏట్లాగ ఉండే.. ఇప్పుడు ఎట్లుందంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలుచోట్ల వృద్ధులు, మహిళలు బొడ్డెమ్మలు ఆడుతూ కారు గుర్తుకే ఓటు వేస్తామని ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, కౌన్సిలర్లు జ్యోతి, మహేశ్, బీఆర్‌ఎస్ నాయకులు మాలిక్‌షాకీర్, కృష్ణారెడ్డి, చెన్నయ్య, ఇర్ఫాన్, వినోద్, రామ్మోహన్, బాబా, ప్రీతమ్, రవీందర్ పాల్గొన్నారు.